ఆంధ్రజ్యోతి ఆంధ్రజ్యోతి 4 MAY 2018



సమావేశంలో మాట్లాడుతున్న పరిపాలనాధికారి దవులూరి

## ఉద్యోగులకు కంప్యూటర్ శిక్షణ

యానాం, మే 3: యానాం నియోజక వర్గంలోని వివిధ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులకు కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వర రావు ప్రారంభించారు. పుదుచ్చేరి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ఆఫీస్, ఆటోమేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక యర్రగుంట వీధిలోగల శ్రీసాయి ఇన్ఫోసిస్, సిటీ అండ్ టీ కంప్యూటర్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు మాట్లాడారు. ఎల్డీసీ, యూడీసీ, స్టెనోగ్రాఫ్ కేడర్ ఉద్యోగులకు తమ వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకు ప్రభుత్వ సూచనల మేరకు ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలిపారు. మూడునెలలపాటు జరగనున్న ఈ శిక్షణ సాయంత్రం 6గంటల నుంచి 9 గంటల వరకు కొనసాగుతుందన్నారు. యానం నియోజకవర్గంలోని సుమారు 29 మంది ఉద్యోగులు ఈ శిక్షణ పొందనున్నారు. ఈ కార్యక్రమంలో సీటీఎస్‌టీ ప్రతినిధి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహకారం

యానాం, మే 3: యానాం రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండీషన్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి చేయూతనిచ్చారు. నామాల సూర్యనారాయణ కుమారుడు నామాల శ్రీనివాస్(ఏసీ మెకానిక్) ఇటీవల ఆకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు తమ సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు నిత్యావసర వస్తువులను, నగదు సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

## శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

యానాం, మే 3: నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐలో పలు కోర్సులలో విద్యార్థులకు వేసవి శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాకరన్ తెలిపారు. యానం ప్రాంత పాఠశాల, కళాశాల విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. డ్యూటీ ఎడ్వయిజర్, సెక్యూరిటీగార్డు, స్పోకెన్ ఇంగ్లిషు కోర్సులకు ఈ నెల 5లోగా ఐటీఐ ద్వారా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. వివరాలకు ఐటీఐ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

యానాం, మే 3: స్థానిక టంగుటూరి ప్రకాశం పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ దినకరన్ తెలిపారు. నాణ్యమైన విద్యను ఉచితంగా అందించేందుకు అంకిత భావంతో కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈనాడు
4 MAY 2018

## 6న మంత్రి చేతుల మీదుగా మసీదు ప్రారంభం

**యానాం:** భిన్న సంస్కృతులు, సంప్రదాయాలతో చారిత్రక కేంద్రంగా ప్రఖ్యాతి పొందిన యానాంలోని ఫ్రాన్సుతిప్పల్లో కొత్తగా నిర్మిస్తున్న మసీదు ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. పర్యాటక కేంద్రం రాజీవ్ రివర్ బీచ్‌లోని కోనవెంకటరత్నంనగర్‌లో భక్తుల విరాళాలతో నిర్మిస్తున్న మసీద్-ఏ-కుబా ను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు చేతుల మీదుగా ఆదివారం ఉదయం 9 గంటల తర్వాత ప్రారంభింపచేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్మాణ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హబీబుల్లా తెలిపారు. మసీదు నిర్మాణ యోచనలో ఉన్న తమకు హైదరాబాద్‌కు చెందిన ఒక ముస్లిం భక్తురాలు స్థలం కొనుగోలు, నిర్మాణ పనుల నిమిత్తం నిర్మాణవ్యయంలో 60శాతం వరకు విరాళం ఇచ్చి అన్ని విధాలుగా సహకరించారని, నిర్మాణానికి సంబంధించిన మిగిలిన మొత్తాన్ని ముస్లిం భక్తులు సమకూర్చారని తెలిపారు. 250 మంది నమాజ్ చేసుకునేందుకు వీలుగా నిర్మిస్తున్న మసీదులో విద్యార్థులకు విద్యాబోధన చేసేలా ముస్లిం ఉద్యోగులు, విద్యావంతులతో ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తామని, కులమతాలకు అతీతంగా అందరికీ విద్యాబోధన కల్పించేందుకు నిర్మాణం తర్వాత చర్యలు చేపడతామన్నారు. యానాం పట్టణంలోని మసీదు వీధిలో ఉన్న పాత మసీదును ఫ్రెంచ్ పాలనలో నిర్మించారు. 1978లో పునరుద్ధరించారు. 1996 నవంబరు తుపాను తర్వాత మరమ్మతులు చేశారు. ప్రజాప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో మసీదును పూర్తి స్థాయిలో ఆధునీకరించారు.



నిర్మాణంలో ఉన్న మసీదులో వజూఖానా

## పోలీసుస్టేషన్‌లో వివరాలు తెలియజేయాలి

యానాం, న్యూస్‌టుడే: యానాం నియోజకవర్గంలో ఇళ్లకు తాళాలు వేసి ఇతర ఊళ్లకు వెళ్లేవారు తమ పర్యటన వివరాలను, తిరిగి ఎప్పుడు వచ్చేది యానాం పోలీస్‌స్టేషన్‌లో తెలియజేయాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిడ్డ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడుతూ పుదుచ్చేరి డీజీపీ సునీల్‌కుమార్ గౌతం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ విధానం అమలు చేస్తున్నామన్నారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం పేరిట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం తొలిసారి అమలు చేసిన ఈ పథకం విజయవంతమవడంతో పుదుచ్చేరి వ్యాప్తంగా తాళం వేసిన ఇళ్లను పర్యవేక్షించే విధానాన్ని పోలీసుశాఖ అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. సమావేశంలో ఎస్సై కట్టా సుబ్బారాజు, ఏఎస్సై కాశీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## మే 19న నవోదయ ప్రవేశ పరీక్ష

**మెట్టకూరు(యానాం):** జవహర్ నవోదయ విద్యాలయంలో తొమ్మిదో తరగతిలో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయడానికి ఈ నెల 19న మెట్టకూరులోని విద్యాలయంలో ప్రవేశ పరీక్ష నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు వైస్ ప్రిన్సిపల్ టీడీ రాజు తెలిపారు. ప్రవేశ పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉదయం 9 గంటలకల్లా పరీక్ష కేంద్రం వద్దకు తప్పనిసరిగా రావాలన్నారు. 10 గంటల నుంచి 12.30 వరకు పరీక్ష జరుగుతుందన్నారు. హాల్ టిక్కెట్ల కోసం ఎన్‌వీఎస్‌అడ్మిషన్‌క్లాస్‌నైన్.ఇన్ వెబ్‌సైట్‌కు రిజిస్టర్ నంబరుతో లాగిన్ అవ్వాలని తెలిపారు. ఇతర వివరాలకు తమ విద్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

## ఆందోళనకు సన్నద్ధమవుతున్న ఉద్యోగులు

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన ఏడో వేతన సంఘం సిఫార్సుల బకాయిలను తక్షణమే చెల్లించని పక్షంలో దశలవారీగా ఆందోళన చేపడతామని పుదుచ్చేరి యునైటెడ్ మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ ప్రకటించింది. సంఘం ప్రధాన కార్యదర్శి ఏ రాజేంద్రన్ మాట్లాడుతూ ఈ నెల 10న ట్రెజరీ వద్ద, 17న విద్యుత్తు శాఖ కార్యాలయం వద్ద, 24న విద్యాశాఖ కార్యాలయం వద్ద ఉద్యోగ సంఘాల సభ్యులు ప్రదర్శనలు చేస్తారన్నారు. కేంద్ర ఉద్యోగులతో సమంగా అసిస్టెంట్లకు వేతనాలు పెంచాలని, ఖాళీగా ఉన్న యూడీసీ, సూపరింటెండెంట్, జూనియర్ అకౌంట్స్ అధికారి, సీనియర్ అక్కౌంట్ అధికారి, పీసీఎస్ అధికారి పోస్టులను భర్తీ చేయాలన్నారు.

## ఉద్యోగులకు కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

**యానాం:** యానాం ప్రాంతానికి చెందిన వివిధ విభాగాల ప్రభుత్వ ఉద్యోగులకు స్థానిక ధుర్రగుంటవారి వీధిలోని శ్రీసాయి ఇన్ఫోసిస్(సీటీ అండ్ టీ)లో ఆఫీస్ ఆటోమేషన్ ట్రైనింగ్ కోర్సులో శిక్షణ తరగతులను ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు గురువారం ఉదయం ప్రారంభించారు. కొత్తగా నేర్చుకునే ఏ అంశమైనా ఉద్యోగుల పనితీరును అద్భుతంగా మెరుగుపరుస్తుందని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కొత్త కోర్సులను నేర్చుకోవాలని ఈ సందర్భంగా దవులూరి సూచించారు. కార్యక్రమంలో సీటీ అండ్ టీ సెంటర్ హెడ్ జి.లక్ష్మి కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

యానాం, న్యూస్‌టుడే: నేతాజీ సుభాష్‌చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐ ద్వారా ఈ వేసవిలో బ్యూటీ అడ్వయిజర్, సెక్యూరిటీ గార్డు, స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సుల్లో పరిమిత కాల శిక్షణ కల్పించేందుకు ఆసక్తి గల సంస్థలు, అధ్యాపకులు ఈ నెల 5 లోగా దరఖాస్తు చేయాలని ప్రిన్సిపల్ ఎస్.ప్రభాకర్ తెలిపారు. ఇతర వివరాలకు తమ ఐటీఐను సంప్రదించాలని కోరారు.

ఈనాడు 4 MAY 2018



రాజీవ్ రివర్‌బీచ్‌లో సందర్శకులు

# యానాం వెళ్దాం.. రండి

## వేసవిలో చల్లని విడిది

న్యూస్‌టుడే, యానాం

వేసవి ఎండలతో ఉక్కపోత, వేడిమికి ఇళ్లల్లో మగ్గిపోయే ప్రజలకు చల్లని గాలులతో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తే కలిగే ఆనందమే వేరు. ప్రకృతి అందాలకు, ప్రశాంతమైన చల్లటి వాతావరణానికి నిలయమైన యానాం గౌతమి గోదావరి పరిసరాలు అలాంటి అనుభూతినే అందరికీ కలిగిస్తున్నాయి. పగలు ఉక్కపోత ఉన్నా సాయంత్రమయ్యే సరికి వాతావరణం పూర్తిగా మారిపోతుంది. ఇలాంటి చక్కటి ప్రకృతిని ఆస్వాదించేందుకు అధిక సంఖ్యలో స్థానికులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులతో యానాంలోని రాజీవ్ బీచ్ సందడిగా మారుతోంది.

## ఇదీ ప్రధాన పర్యాటక ఆకర్షణ

ప్రకృతి రమణీయతతో ఆహ్లాదంగా ఉండే రాజీవ్ రివర్‌బీచ్ పరిసరాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. యానాంను పర్యాటకంగా తీర్చిదిద్దడం కోసం రిలయన్స్ సంస్థ సామాజిక బాధ్యత నిధులతో నిర్మించిన శివ స్నానఘట్టం, భరతమాత, మౌంట్ ఆఫ్ మేరీ జీసస్ విగ్రహాలు, నాగూర్ మీరాసాహెబ్ మందిరం, యానాం ఒబెలిస్క్, టవర్‌లు, బుద్ధా పార్కు, బొటానికల్ గార్డెన్ తదితర ప్రాంతాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. 230 ఏళ్ల పాటు ఫ్రెంచ్ పాలనలో ఉన్న యానాంలో ఫ్రెంచ్ పాలకులు నిర్మించిన రోమన్ క్యాథలిక్ చర్చి, రాజమహేంద్రవరం రెడ్డి రాజులు నిర్మించిన మీసాల వెంకన్న ఆలయం, రాజరాజేశ్వరుని ఆలయాలను పర్యాటకులు తిలకిస్తుంటారు. మామూలు రోజుల్లో రద్దీ ఎలా ఉన్నా వేసవి లోనూ, సెలవుల్లోనూ రద్దీ రెట్టింపవుతుంది.



ట్రాంపోలిన్ వద్ద చిన్నారుల ఉత్సాహం



సంధ్య వేళలో గోదావరి అందాలు

## కొత్త కొత్తగా..

యానాం గౌతమి గోదావరి పరిసరాలను సద్వినియోగం చేయడానికి పుదుచ్చేరి పర్యాటకశాఖ ద్వారా పెర్రీలో బోట్‌హౌస్‌ను ప్రస్తుతం ఆధునికీకరిస్తున్నారు. రూ. కోటి వ్యయంతో బోట్‌హౌస్ వద్ద రెస్టారెంట్, నీటిపై తేలే ఇంటిని తలపించే బోట్, పది మంది ప్రయాణించే స్పీడ్‌బోట్ త్వరలో రానున్నాయి. గోదావరిలో అయిదో నంబరు దీవిని కేంద్ర పర్యాటకశాఖ నిధులు రూ. 8 కోట్ల వ్యయంతో ఇప్పటికే అభివృద్ధి చేస్తున్నారు. దరియాలతిప్ప చేరువలోని మూడో నంబరు దీవిని తాళ్లరేవు మండలంలోని కోరంగి టూరిజం ప్రాజెక్టు తరహాలో అభివృద్ధి చేస్తున్నారు.

## లోపాలు అనేకం..

యానాం రాజీవ్ బీచ్‌ను పర్యాటక కేంద్రంగా 2000 సంవత్సరం నుంచి అభివృద్ధి చేస్తున్నా ఇంతవరకు ఇక్కడ మరుగుదొడ్ల నిర్మాణం జరగలేదు. కొద్ది నెలల కిందట రాజీవ్‌పార్కు వద్ద మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభించినా ఇంతవరకు పూర్తి కాలేదు. దీంతో దూరప్రాంతాల నుంచి వచ్చే మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. యానాంలోకి ప్రవేశించే ప్రైవేటు బస్సులు, కార్లు పుదుచ్చేరి ట్రాన్స్‌పోర్టు పర్మిట్ చెల్లించాల్సిందే. దీనితో ఆటోలు, ప్రైవేటు వాహనాలు లోనికొస్తే పర్మిట్ నగదు లేదా జరిమానా చెల్లించాల్సి వస్తుందని యానాం రావడానికి ఇష్టపడటం లేదు. అధికారుల కళ్లుగప్పి ఎవరైనా వచ్చినా వారిని పోలీసులు తనిఖీల పేరిట వేధించి లంచాలు గుంజడంతో కొత్తవారు ఊర్లోకి రావడానికి జంకుతున్నారు. దూరప్రాంతాల నుంచి బస్సుల్లో వచ్చే సందర్శకులకు పర్యాటక ప్రదేశాలు, హోటళ్లు, లాడ్జీలు తదితర వివరాలు చెప్పేందుకు టూరిస్టు గైడులూ లేరు. ప్రభుత్వం దర్శనీయ ప్రదేశాల వివరాలతో ఎలాంటి హోర్డింగులు పెట్టకపోవడంతో కొత్తవారి ఇక్కట్లు వర్ణనాతీతం. ఏపీ టూరిజంతో అంతర్రాష్ట్ర ఒప్పందాలు కుదుర్చుకుని పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటే యానాంకు మరింత మంది సందర్శకులు పెరిగే అవకాశం ఉంది.

తేది : 4 MAY 2018

## ఉద్యోగులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి

**పరిపాలనాధికారి దవులూరి**

యానాం: ప్రభుత్వ ఉద్యోగులు తమ వృత్తినైపుణ్యాన్ని మెరుగుపర్చుకుంటూ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఆయన ప్రభుత్వ ఉద్యోగులకు ముఖ్యంగా ఎల్‌డీసీ, యూడీసీ, స్టెనోగ్రాఫర్ కేడర్ వారికి తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ప్రభుత్వ ఆదేశాలమేరకు వారికి వృత్యంతర శిక్షణా కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎర్రగుంట వీధిలోని శ్రీసాయి ఇన్ఫోసిస్(సీటీఅండ్‌టీ) వారు ఉద్యోగస్తులకు 29 మందికి ప్రతి రోజు సాయంత్రం 6గంటలనుంచి 9గంటలవరకు శిక్షణను మూడు నెలలపాటు ఇవ్వనున్నారు.

## కార్పొరేట్‌కు దీటుగా జూనియర్ కళాశాల

**ఎస్‌టీపీపీ నూతన ప్రిన్సిపాల్ దినకర్**

యానాం: కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఎస్‌టీపీపీ ప్రభుత్వ జూనియర్ కళాశాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని కళాశాలకు యూపీఎస్సీ(యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్)నుంచి నియమితులైన ఎన్.దినకర్ పేర్కొన్నారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడారు. ప్రభుత్వ కళాశాలలో మౌలిక సౌకర్యాలకు లోటులేదని, కాని విద్యార్థుల్లో అంకితభావాన్ని పెంపొందించడం ద్వారా మంచి ఫలితాలు సాధించి విద్యాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేయడంతో పాటు వారిని కాంపిటేటివ్ పరీక్షలకు వెళ్లే విధంగా తీర్చిదిద్దేవిధంగా ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్‌ను అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రత్నప్రభ, భవాని, సాయి, పీఈటీ పాలికి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 7వ వేతన సంఘ సిఫార్సులకు నిరసన

యానాం:

ఏడో వేతనసంఘ సిఫార్సులు, తదితర డిమాండ్లు అమలు చేయాలంటూ ప్రభుత్వ ఉద్యోగులలోని మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ దశలవారి నిరసన కార్యక్రమానికి గురువారం పిలుపునిచ్చింది. అసోసియేషన్ కార్యదర్శి ఎ.రాజేంద్రన్ విలేకరులతో మాట్లాడుతూ మే 10న ట్రెజరీల ముందు ప్రదర్శన, మే17న విద్యుత్ శాఖ కార్యాలయం ముందు నిరసన, మే17న విద్యాశాఖ వద్ద మే24న దశలవారీగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఏడో వేతనసంఘం సిఫార్సుల అమలు లేదని ఏరియర్స్ ఇవ్వలేదని అన్నారు. అదేవిధంగా హెచ్ఆర్ఏ, చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అలవెన్స్ అమలు చేయాలని ఆయన కోరారు. కేంద్రం హెచ్ఆర్ఏను జూలై1, 2017 సంవత్సరం నుంచి ప్రారంభించినప్పటికీ పుదుచ్చేరి ప్రభుత్వం మాత్రం అమలు చేయడం లేదని ఆయన అన్నారు.

## వేసవి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

యానాం: నేతాజీసుభాష్‌చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐలో కాలేజీ, స్కూల్ విద్యార్థులకు వేసవికాలంలో వివిధ అంశాల్లో పరిమిత శిక్షణ ఇచ్చేందుకు వివిధ సంస్థల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.ప్రభాగర్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బ్యూటీ అడ్వైజర్, సెక్యూరిటీగార్డు, స్పోకెన్ ఇంగ్లిషు వాటిలో ఆయా సంస్థల విద్యార్థులకు శిక్షణ ఇవ్వాల్సివుంటుందన్నారు. ఆసక్తి గల సంస్థలు ఈనెల 4 నుంచి 5వ తేదీలోగా యానాం ప్రభుత్వ ఐటీఐ వద్ద దరఖాస్తులు పొందవచ్చునని వాటిని అదేరోజు సమర్పించాలని ఆయన తెలిపారు.

## ఉత్తమ క్రీడాకారులుగా తయారుకావాలి

యానాం: క్రీడాకారులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా తయారు కావాలని యూకోబ్యాంకు మేనేజర్ పివి రామారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో వేసవి క్రీడా శిక్షణలో భాగంగా 20మంది అథ్లెటిక్స్‌క్రీడాకారులకు 10 రోజులపాటు న్యూట్రిషన్ డైట్‌ను ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాంలోని క్రీడావనరులను సద్వినియోగం చేసుకోవాలని విద్యతో పాటు క్రీడలకు సమప్రాధాన్యతను ఇవ్వాల్సిన ఆవశ్యకత వుందని అన్నారు. అథ్లెటిక్స్‌కోచ్ పల్లిసెట్టి శేఖర్ పర్యవేక్షణలో క్రీడాకారులు శిక్షణ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మేనేజర్ పీవీ.రామారావును వ్యాయామ ఉపాధ్యాయుడు చింతావెంకన్న, రాజీవ్‌గాంధీ ఇంగ్లీషు మీడియం పాఠశాల పీఈటీ బీవీకే మోహన్, కోచ్ శాంతిరామ్ తదితరులు అభినందించారు.

## 19న నవోదయ పరీక్ష

యానాం: యానాం నవోదయ విద్యాలయాలోనికి 9వ తరగతిలోనికి లేటరల్ ఎంట్రీ ద్వారా అడ్మిషన్లకు ఈనెల 19న శనివారం ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నట్లు వైస్ ప్రిన్సిపాల్ టీవీ.రాజు గురువారం ప్రకటనలో తెలిపారు. 19వ తేదీ ఉదయం 10 గంటలనుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు స్థానిక మెట్టకూరులోని నవోదయ విద్యాలయలో పరీక్ష నిర్వహిస్తారని పరీక్ష సెంటరుకు అభ్యర్థులు ఉదయం 9గంటలకే హాజరు కావాలని సూచించారు. అదేవిధంగా హాల్‌టికెట్‌లను డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ. ఎన్‌వీఎస్ అడ్మిషన్‌క్లాస్‌నైన్. ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా రిజిష్టరు నెంబర్ లేదా ఫోన్ నెంబరు ద్వారా లాగిన్ అయి డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

4 MAY 2018

## ఉద్యోగులకు ఆటోమేషన్ ట్రైనింగ్

యానాం : యానాంలో ప్రభుత్వ ఉద్యోగులు కంప్యూటర్‌లో నైపుణ్యం పెంపొందించుకునేందుకు యానాం ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలో ఆటోమేషన్‌లో గురువారం శిక్షణ ఇచ్చారు. పుదుచ్చేరి ప్రభుత్వ సూచనల మేరకు ఎల్‌డిసి, యుడిసి, స్టెనోగ్రాఫర్ కేడర్ ఉద్యోగులకు ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 29 మంది ఉద్యోగులు సాయంత్రం 6 నుండి 9 గంటల వరకూ మూడు నెలల పాటు ఈ శిక్షణ ఇస్తామని తెలిపారు. దీన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## శిక్షణా సంస్థలకు ఆహ్వానం

యానాం : యానాం సుభాష్ చంద్రబోస్ పారిశ్రామిక శిక్షణ సంస్థలో వేసవిలో వివిధ విభాగాల్లో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ ప్రభాకర్ కోరారు. బ్యూటీ అడ్వయిజర్, సెక్యూరిటీ గార్డ్స్, స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. మే 5లోగా ఆయా సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## జవహర్ మినీ బాలభవన్ వేసవి శిక్షణ

యానాం : వేసవి సెలవుల్లోనూ జవహర్ మిని బాలభవన్ అందుబాటులో ఉంటుందని, దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాళే సాయినాథ్ తెలిపారు. యానాం విద్యార్థులకే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే చిన్నారులకు కూడా ఇక్కడ శిక్షణ ఇస్తామన్నారు. శాస్త్రీయ నృత్యం, సృజనాత్మక చిత్రలేఖనం, కుట్లు, అల్లికలు, వాయిద్య సంగీతం, కీ-బోర్డు, వీణ, వయోలిన్, పలు క్రీడల్లో ఈ శిక్షణ ఉంటుందన్నారు. ఆరేళ్ల నుంచి 16 ఏళ్లలోపు చిన్నారులు దీనికి అర్హులన్నారు. ఇతర వివరాలకు మినీబాలభవన్ సూపర్‌వైజర్ చింతా కొండలరావును సంప్రదించాలన్నారు.

విజయభాను 4 MAY 2018

# ఉచిత రేషన్ బియ్యం తక్షణం విడుదలచేయాలి

యానాం : దారిద్ర్యరేఖకు దిగువనున్న పేద ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని తక్షణం విడుదలచేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఉచిత బియ్యం పథకాన్ని నీరు గార్చేందుకు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరన్‌బేడి వైఖరివలన పేద ప్రజలకు ఉచిత బియ్యం అందని ద్రాక్షలా మారిందని దీనికి పూర్తిగా గవర్నర్ వైఖరే కారణం అని ఆరోపించారు. గతంలో ఉన్న గవర్నర్‌లు ఈ పథకాన్ని కొనసాగించారని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత లెఫ్టినెంట్ గవర్నర్‌గా కిరణ్‌బేడి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకించేలా ఈ పథకాన్ని అడ్డంపెట్టుకొని కాలయాపన చేస్తున్నారన్నారు. ఉద్యోగులకు, ఉన్నత కుటుంబాలకు బియ్యం ఇవ్వడం కుదరదని చెప్పి గవర్నర్ ఇప్పటికి రెండు సంవత్సరాలు గడుస్తున్నా దానిని ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. అలా జరగనప్పుడు పేదలకు ఉచిత బియ్యాని పంపిణీ చేయకుండా అడ్డుకోవటం ఏమిటని మండిపడ్డారు.

గతంలో అనేక నెలలు బియ్యం ఇవ్వలేదని, ఈ ఏడాది జనవరి నెలలో బియ్యం ఇచ్చారని మిగిలిన నెలలకు ఇప్పటివరకు బియ్యం అందలేదన్నారు.

ప్రభుత్వానికి లెఫ్టినెంట్ గవర్నర్‌కు మధ్య ప్రత్యక్షయుద్ధంలో పేద ప్రజలకు పథకాలు అందకుండా చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై సత్వరము చర్యలు చేపట్టి బియ్యం జారీకాని నెలలకు కూడా విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని లేనియెడల ప్రజలందరూ ఉకమ్ముడిగా పరిపాలనాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఉచిత బియ్యాని విడుదలచేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## పుదుచ్చేరి బయలుదేరి వెళ్ళిన పరిపాలనాధికారి

యానాం : ప్రభుత్వ ఆదేశాలమేరకు యానాం పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు పుదుచ్చేరి బయలుదేరి వెళ్ళారు. గురువారం మధ్యాహ్నం యానాం నుండి రోడ్డుమార్గంగా వైజాగ్ చేరుకొని అక్కడ నుండి విమానంలో చెన్నై విమానాశ్రయానికి చేరుకొన్నారు. అక్కడ నుండి రోడ్డు మార్గంగా పుదుచ్చేరి చేరుకొని ప్రభుత్వ అతిథిగృహంలో బసచేసి శుక్రవారం ప్రభుత్వ సమావేశాలలో పాల్గొననున్నట్లు తెలిసింది. ప్రభుత్వ సమావేశాలు ముగిసిన తరువాత సోమవారం యానాం చేరుకొనున్నట్లు తెలిపారు.

# పేదలకు ఇళ్ళపట్టాలు మంజూరుచేయాలి

## డిఎంకె కన్వీనర్ భాష డిమాండ్

యానాం : బడుగు బలహీన వర్గాల ప్రజలకు తక్షణం ఇళ్ళ పట్టాలు మంజూరు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిఎంకె కన్వీనర్ ఎస్ఎంటి భాష డిమాండ్ చేశారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు గత మూడు శాసనసభ ఎన్నికలలో పేద ప్రజలకు ఇళ్ళ పట్టాలు మంజూరచేస్తానని ఎన్నికల హామీలు ఇస్తున్నారని గత పదిహేను సంవత్సరాలుగా పేదలకు పట్టాలు మంజూరు చేయడంలో పూర్తిగ విఫలమవుతున్నారన్నారు. పేదలకు వసతి సౌకర్యం కల్పించలేని ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం తగదన్నారు. ప్రభుత్వ భూములను ఎక్వైరిచేసి పట్టాలను మంజూరుచేయాలని లేని యెడలా దీనిపై ఆందోళన చేపడతామన్నారు. అలాగే ఏళ్ళ తరబడి ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను తక్షణం భర్తీచేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ బడులను మూసి వేసేందుకు పోస్టులు భర్తీచేయడంలేదని కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించడానికే ప్రభుత్వం ఈ దిశగా పనిచేస్తుందని ఆరోపించారు. పారా టీచర్లను వచ్చే యేడాది నుండి భర్తీచేస్తే దీనిపై న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

వెలుగు 4 MAY 2018

# యానాం వాసికి రాష్ట్రపతి నుండి ప్రశంస



యానాం, మే3(వెలుగు విలేకరి): అద్దాల వెనుక దేవుళ్ళ బొమ్మలు వేసి ప్రముఖులకు కానుకలు పంపడాన్ని అభిరుచిగా మార్చుకున్న యానాంకు చెందిన తాళ్ళ వ్యాపారి గ్రంధి సత్యనారాయణ అలియాస్ సత్తిపండుకు భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుండి ప్రశంసాపూర్వకమైన లేఖ వచ్చింది. శ్రీరామనవమి సందర్భంగా సీతా, లక్ష్మణ సమేత శ్రీరామచంద్రుడి చిత్రాన్ని అద్దం వెనుక సూదితో చెక్కి పంపిన సత్యనారాయణకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రశంసలు తెలిపేసినట్లు ఆయన వ్యక్తిగత కార్యదర్శి విక్రమ్ సింగ్ లేఖ పంపించారు. 20 ఏళ్ళ నుంచి పలువురు జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులకు సత్యనారాయణ ఇలా కానుకలు పంపారు.



ప్రభుత్వం, గవర్నర్‌ల మధ్య ఆధిపత్య పోరులో

# బక్కచిక్కిన ఉచిత బియ్యం పథకం

4 MAY 2018





**కోర్రీల కోరల్లో ఉచిత బియ్యం పంపిణీ పథకం**

**నిధులు బారెడు.. పంపిణీ మూరెడు**

**25 నెలల్లో కేవలం 11 నెలలు ప్రజల ముంగిట్లోకి బియ్యం**

**14 నెలల బియ్యం పంపిణీకి ప్రభుత్వం ఎగనామం**

**బయటకు బాహాటంగా రాని రాజకీయ పార్టీలు**

యానాం, మేనెలాగో ప్రతినిధి: అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జనరంజకపాలన సాగిస్తామని ఎన్నికల సమయంలో గొప్పలకు పోతూ ఎన్నెన్నో ఉచిత పథకాలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరా ఏ ఒక్క ఉచిత పథకాన్ని కనీసస్థాయిలో అమలు చేసే పరిస్థితులు ఎన్నెన్నో విచిత్రపరిణామాల క్రమంలో లేకపోగా ఉచిత బియ్యం పంపిణీ పథకం రాజ్‌నివాస్ కార్యాలయ కోరల్లో చిక్కుకుపోయి ఒక వైపు గవర్నర్ ఆధిపత్యపోరు, మరో వైపు ప్రభుత్వ ఉదాసీనవైఖరి వెరసి ఉచిత బియ్యం పంపిణీ ... 2016 మే నుండి 2018 మే వరకు 25 నెలలకుగాను ... కేవలం 11 నెలలు మాత్రమే బియ్యం పంపిణీ జరగగా మిగిలిన 14 నెలలు ... 2017 సంవత్సరానికి వచ్చేటప్పటికి 12 నెలలకు గాను కేవలం నాలుగు నెలలు మాత్రమే ఉచిత బియ్యం పంపిణీ జరగగా 2017లో 8 నెలల ఉచిత బియ్యం పంపిణీకి ప్రభుత్వం ఎగనామం పెట్టింది. 2018 సంవత్సరం వచ్చేటప్పటికి 5 నెలలు గడుస్తున్నా కేవలం జనవరికి సంబంధించి బియ్యం పంపిణీ జరగగా ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించి బియ్యం పంపిణీ ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 25 నెలలు గడుస్తుండగా ...

[illegible]